## ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



మాచర్ల, (మాచర్ల ప్రతినిధి వేల్పుల చిన్న గురవయ్య) (శుభోదయం న్యూస్) : : జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ సిద్ధ లింగయ్య హెచ్చరించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం పిడి సిద్ద లింగయ్య ఆధ్వర్యంలో జరిగింది.పిడి సిద్ధలింగయ్య మాట్లాడుతూ పని ప్రదేశాలలో కొంతమంది ఫస్ట్ ఎయిడ్, మంచినీరు వంటి మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనికి హాజరు కాని వారిని హాజరైనట్లుగా అటెండెన్స్ రిజిస్టర్ దిద్దినట్లు గుర్తించామని, పని ప్రదేశాలలో నేమ్ ప్లేట్లు కూడా ఏర్పాటు చేయలేదని, చనిపోయిన వారి పేర్ల మీద కూడా కొందరికి పేమెంట్లు చేయడం జరిగిందన్నారు. వేలిముద్రలు, సంతకాలు లేకుండానే పేమెంట్లు ఎలా ఇచ్చారని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ ల పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చేసిన పని దినాల మచ్చర్ రిజిస్టర్ కు, ఎంబుక్ కు పొంతన లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఒకే ఇంట్లో భార్యా,భర్తల పేరిట రెండు జాబ్ కార్డులను మంజూరు చేయించి వారికి పేమెంట్లను ఇవ్వడం జరిగిందని, సహకరించిన ఎఫ్.ఓ లపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.పలు గ్రామాల్లో చనిపోయిన వారికి రోజుల తరబడి పేమెంట్లను వారి ఖాతాలలో జమ చేశారని, నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం తోనే పలువురు క్రిందిస్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడటం జరిగిందన్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల నుండి త్వరలో రికవరీలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్.ఆర్.పి జె.ఎస్ రాజు, ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, కొరటా మల్లికార్జునరావు, ఏపీవో నాగ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల్లో వర్క్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయండి! - జనసేన రాంబాబు వినతి



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామంలో అభివృద్ధికి సంబంధించిన పంచాయితీల్లో పనుల పట్టిక (సిటిజన్ చార్టర్ బోర్డ్) ప్రజలకు అర్థమయ్యే భాషలో ఉండాలని తెలియజేస్తూ సంబంధిత పిఆర్ ఆర్ డి కమిషనర్ కృష్ణ తేజకు విన్నవించినట్టు జనసేన పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు మండలం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన అంతర్గత రోడ్లు డ్రైనేజీలకు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనుల గురించి వాటి బడ్జెట్ గురించిన వివరాలతో కూడిన బడ్జెట్ పట్టికను పంచాయతీ ఆఫీసుల్లో ప్రజలకు సాధారణ భాషలో ఉండాలని కోరేమన్నారు. ఇదిలా ఉండగా ఎన్ఆర్ఈజీఎస్ లో జరుగుతున్న సాంకేతిక లోపాలను కూడా గతంలో ప్రశ్నించడం జరిగిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి : ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్) : : యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు టాప్ కార్యక్రమం వేగవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు గారు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా చూడాలని, సభ్యత్వం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త విధిగా పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## పత్రికా స్వేచ్ఛను కాపాడడం ప్రజాస్వామ్యవాదులు ప్రజలందరి బాధ్యత

## వై.పాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య

ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి- కాకర్ల కోటయ్య



(శుభోదయం న్యూస్): జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో చిన్నారి విధ్యార్ధులతో కలిసి ప్రెస్ క్లబ్ సభ్యులు సహాఫంక్తి భోజనం చేసారు ....అనంతరం అక్కడి చిన్నారి విధ్యార్ధులకు పండ్లు ఫలహారాలు అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య మాట్లాడుతూ జాతీయ పత్రికా దినోత్సవం ఈ విధంగా గిరిజనంతో విలేఖరులు మమేకం కావాడం వారితో కలిసి సహాఫంక్తి భోజనం చెయడం ఆనందదాయక మని అన్నారు ప్రజాస్వామ్యంలో పత్రిక అంతర్భాగమని ఆపత్రికల విలేఖరులంగా సమాజం పట్ల సమాజంలోని పేదరికం అవగాహన ఇలాంటి కార్యక్రమాలద్వారా తెలుకోవచ్చని పెర్కోన్నార.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోషియేషన్ కమీటీలోని సభ్యులైన ప్రకాశ్ , షరీఫ్ , నాయుడు , క్రృపా , నాసరయ్య , రాము , షమిముల్లా ,రమేశ్ బొర్రరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మొదటి అన్నదాన కార్యక్రమాన్ని పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని విజయ లక్ష్మి దంపతుల సహకారంతో ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరము కార్తీక మాసం నవంబర్ 16 నుండి జనవరి 16 వరకు ఉచిత శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకట రాజా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య లు నిర్వహిస్తున్నారు. ఈ శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విరాళాల సేకరణలో సహాయ సహకారాలు అందించిన కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఎంతైనా అభినందనీయులని దేవస్థాన చైర్మన్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, ఓగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, రాచూరి సురేష్, కంబాల రోశయ్య స్వామి, అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహులకు ఘనంగా నివాళులు!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక గ్రంథాలయ ఆవరణంలో గ్రంథాలయ పితామహులు కీర్తిశేషులు ఎస్ ఆర్ రంగనాథన్ పాతూరి నాగభూషణం ఐ ఎన్ జి వెంకట రమణయ్య చిత్రపటాలకు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆయుర్వేద వైద్యులు శ్రీమతి ప్రియాంక శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ రాజా లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బైరెడ్డి, దారపనేని




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర,(శుభోదయం న్యూస్): చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు, సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్లు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా ప్రజలకు నిరంతరం సేవలు చేసిన రామ్మూర్తి నాయుడు మరణం చంద్రగిరి నియోజకవర్గానికి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు పేర్కొన్నారు. నుచ్చుపొద ఫీషర్ కమిటీ మాజీ సభ్యులు కౌలూరి ఖాజా రహమతుల్లా, యర సింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్ తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## : మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం - మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి




టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు ఆకస్మిక మృతి చాలా బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరులు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి నారా కుటుంబానికి తీరని లోటన్నారు. రామ్మూర్తి నాయుడు చంద్రగిరి శాసనసభ్యులుగా నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారని ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## డ్రైనేజ్ వ్యవస్థ పై దృష్టి పెట్టిన... ఈవో అరవింద రెడ్డి



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): డ్రైనేజీ వ్యవస్థ పై ఈఓ అరవింద రెడ్డి పామూరు పట్టణంలో పురవీధులు అన్ని తిరుగుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వెంటనే జెసిబి సహాయంతో సమస్యకు పరిష్కారం చూపిస్తున్న ఈవో అరవింద్ రెడ్డి ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో పట్టణంలోని అక్కడక్కడ డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా ఉండటంతో స్వయంగా పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు పామూరు పట్టణ ప్రజల మనల్ని పొందుతున్న ఈవో అరవింద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల్ల నరసింహ ఇర్రి కోటిరెడ్డి పంచాయతీ సిబ్బందియాటరాఘవులు కృష్ణవేణి నవీను తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి, కనిగిరి ఇన్చార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు, (శుభోదయం న్యూస్ ): కనిగిరి మండలం దిరిశవంచ పంచాయితీ సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు లక్ష్మీ నరసమ్మ ల కుమారుడు గుంటూరి మల్లికార్జునరావు వివాహ వేడుకలో ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలుతెలియజేశారుఈ




కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,వైసీపీఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్ర రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల గురవయ్య వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పోప్షన్ సభ్యులు చింతం శీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచి గొబ్బిళ్ళ శ్రీను,సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,హనుమంతం పాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ సర్పంచి ప్రసాద్ రెడ్డి, కోలా విలియం కోలా రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కలంగా పామూరుకి సాగర్ జలాలు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి పుష్కలంగా సాగర్ జలాలు రావడం జరిగింది. పట్టణంలో నీటి కొరత రాకుండా చూడాలని డాక్టర్ ఉగ్ర ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పూర్తిస్థాయిలో సాగర్ జలాలు పట్టణంలో ఇంటింటికి సరఫరా అవుతున్నవి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పామూరు పట్టణంలో మంచినీటి కొళాయిల కొరత, నీటి కొరత లేదని గ్రామస్తులు అంటున్నారు.

## ఉడుముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్చార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి నగర పంచాయతీ పవిత్ర కళ్యాణ మండపము నందు ఉడుముల వెంకటేశ్వర రెడ్డి (టీచర్ ) పద్మావతి ల కుమార్తె "వైష్ణవి వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైసీపీఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్ర రెడ్డి,వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పోప్షన్ సభ్యులు చింతం శీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచి గొబ్బిళ్ళ శ్రీను,సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,హనుమంతం పాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం బాల పంచాయతీతోనే సాధ్యం : ఎం.పి.డి.ఓహనుమంతరావు




కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): మన కోసం మనం కార్యక్రమం బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతున్న బంగారు బాలోత్సవాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన మన కోసం మనం కార్యక్రమాన్ని కనిగిరి మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు,సి.డి.పి ఓ సరోజిని పర్యవేక్షిస్తూ కనిగిరి పట్టణంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. అన్ని పాఠశాలలో చిల్డ్రన్ క్యాబినెట్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిల్డ్రన్ క్యాబినెట్స్, అడల్సేంట్ గర్ల్స్ క్లబ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ప్రధానోపాధ్యాయురాలు కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికల పాఠశాల లో జరిగిన చిల్డ్రన్ క్యాబినెట్ సమావేశానికి హాజరైనారు.పాఠశాల స్థాయిలో వ్యాసరచన,డిబేటింగ్ పోటీలు నిర్వహించినారు. ఈ సందర్బంగా కిశోర బాలికలకు వారి హక్కులు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిషేధం,బాలల అక్రమ రవాణా,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,అత్యవసర ఫోన్ 112,పోలీస్ 100,మహిళా హెల్ప్ లైన్ 181 పై అవగాహన కలిగించారు.ఎం పి డి ఓ, సీడీపీఓ మాట్లాడుతూ బాలల క్యాబినెట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత మరియు బృందం సామర్థ్యలను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని అన్నారు.కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, గుడ్ హెల్ప్ ప్రతినిధి కరాటే రాజేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత మెడికల్ క్యాంపుని వినియోగించుకోండి : తాతపూడి దేవ సహాయం



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏవీఎస్ కార్డియాక్ సెంటర్ ట్రిపుల్ కేన్ చెన్నై వారి సౌజన్యముతో ఈనెల 17 వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి వెలిగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ తాతపూడి దేవసహాయం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, నరముల బలహీనత, మెదడు, చర్మ సంబంధిత వ్యాధులు బిపి, షుగర్ కంటి పరీక్షలు మరియు ఇతర వ్యాధులకు అన్ని రకముల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కంటి ఇతర వ్యాధులకు అవసరమగు ఆపరేషన్ లు ఉచితంగా చేస్తారని కావున వెలిగండ్ల మండలం లోని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవ సహాయం కోరారు. మరిన్ని వివరాల కొరకు 8778087510 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## బైకు బొలెరో డి వ్యక్తి మృతి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర,(శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని గుమ్మలంపాడు వద్ద ద్విచక్ర వాహనం బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొదిలి నుంచి ద్విచక్ర వాహనంపై పామూరు వస్తున్న పోలా రాజా, పోలా వెంకటరమణ లు వారి కుమారులు ఇద్దరు ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ని ఢీకొనగా సంఘటన స్థలంలోనే పోలా రాజా మృతి చెందడం జరిగింది. అతని భార్య వెంకట రమణ కు , ఇద్దరు పిల్లలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా బాధితులను పామూరు ప్రభుత్వ వైద్యశాలకు



తరలించి ప్రథమ చికిత్స చేసి ఒంగోలు రిమ్స్ కు బాధితులను తరలించడం జరిగింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి 108 సిబ్బంది రావడంతో బాధితులకు ప్రథమ చికిత్స అందించి ఒంగోలు రిమ్స్ కు తరలించేందుకు అవకాశం కుదిరిందని స్థానికులు తెలిపారు. 108 సిబ్బంది మహేష్, ఎస్.కె హుస్సేన్ భాషాలను గ్రామస్తులు అభినందించారు

## విద్యుత్ ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజల పై మోపే భారాన్ని ప్రభుత్వమే భరించాలి




నెల్లూరు జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) :మండలం లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ అద్వర్యంలో శనివారం దర్నా నిర్వహించారు.ఈ దర్నా యొక్క ముఖ్య ఉద్దేశం విద్యుత్ ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజల పై మోపే భారాన్ని ప్రభుత్వమే భరించాలని,కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నవంబర్ 16 న మండల డివిజన్,జిల్లా కేంద్రాల లోని



విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసనలు వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రాలు అందించడమే ఈ పిలుపు యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆ పిలుపులో భాగంగా సైదాపురం సబ్-స్టేషన్ వద్ద ధర్నా చేసి అసిస్టెంట్ ఇంజనీర్,విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి పోలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ ట్రూ అఫ్ చార్జీల పేరుతో 6072 కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు.అదేవిదంగా ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ పాలన లో జగన్మోహన్ రెడ్డి మోపిన ట్రూ ఆప్ చార్జీల భారాన్ని రద్దు చేస్తామని చెప్పి నేడు అధికార పార్టీ ఐనటువంటి కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు.మాట తప్పక పోవడమే కాకుండా 2023- 2024 సంవత్సరం కు సంబంధించి మరో 11826 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడానికి రంగం సిద్ధం చేస్తున్నదన్నారు.ఇప్పటికే పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరగడంతో పాటు ఈ కరెంటు చార్జీల భారం సామాన్య ప్రజల జీవనాన్ని మరింత దుర్భరం చేస్తున్నదన్నారు.అందుకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 6072 కోట్ల రూ కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు కె.చెంగల్ రావు ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు పి.వెంకటయ్య ఐ.ఎఫ్.టి.యు పి.వెంకటరమణయ్య ఐ.కృష్ణయ్య లు పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు జడ సుధాకర్ ఘనసన్మానం



లింగసముద్రం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్ ): జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు జడ సుధాకర్ ను జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు.సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేస్తూ ఎన్నో సంచలనాత్మక కథనాలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా ఆయన చేసిన కృషి ఎనలేనిది. ఒకే పత్రికలో ప్రారంభం నుండి సుదీర్ఘకాలం విధులు నిర్వహించడంతో పాటు అంకితభావంతో పనిచేస్తున్నారు. అదేవిధంగా మండలంలో వివిధ పత్రికల్లో పని చేయడానికి ముందుకు వచ్చిన ఎంతోమంది విలేకరులకు ఆదర్శంగా నిలిచి విలువలతో కూడిన జర్నలిజాన్ని నేర్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. మండలంలో సీనియర్ జర్నలిస్టుగా ఉన్న జడ సుధాకర్ రావును తోటి జర్నలిస్టులు పూలమాలవేసి దుశ్శాలువా కప్పి చిరు కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పూరిమిట్ల బాలకోటయ్య, తిమ్మారెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు దగ్గు వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉచిత శస్త్ర చికిత్స వైద్య శిబిరం



యాడికి, నవంబర్ 16 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ నందు ఆదివారం ఉచిత శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేదుకాపుర ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ శస్త్ర చికిత్స నిపుణులు ప్రశాంత్ రెడ్డి , స్త్రీల వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ డాక్టర్ లలితా దేవి పాల్గొంటారు.ఈ శిబిరంలో హెర్నియా, అపెండిసైటిస్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్, ఫిస్టులా, వరిబీజం, ఫైల్స్, సున్తీ ఆపరేషన్ చర్మ మార్పిడి, షుగర్ పండ్లు, స్త్రీలకు సంబంధించి నార్మల్ డెలివరీ, సిజేరియన్ డెలివరీ, గర్భసంచి తొలగింపు, గర్భాశయ కుట్లు, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, స్త్రీ మరియు గర్భిణీలకు ప్రత్యేక చికిత్స, తదితర వాటికి పరీక్షలు చేసి అవసరమైన పేషెంట్లకు ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.మాతృశ్రీ హాస్పిటల్ గుత్తి నందు ఎన్టీఆర్ వైద్య సేవ కింద అర్హులైన రోగులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు.కావున ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని అవసరమైన వారు తగిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.శ్రీ వివేకానంద హై స్కూల్ యాడికి 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తారు అని తెలియజేశారు. కావున యాడికి మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ క్యాంపులో పాల్గొని తగిన సలహాలు సూచనలు పొందగలరని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ మరియు వేదుకాపుర ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత మూర్తి రామోజీరావు గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) గుంటూరు:అంకితభావం, దైర్యం, పట్టుదల, క్రమశిక్షణలతో ఎంచుకున్న ప్రతీ రంగంలోనూ అగ్రస్థానాన్ని అందుకొన్న రామోజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపకులు, పద్మ విభూషనుడు స్వర్గీయ చెరుకూరి రామోజీరావు జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తన జీవిత ప్రయాణంలో ఎదురైన ఎన్నో ప్రతికూలతలను సమర్ధవంతంగా తట్టుకొని , అవరోధాలను అవకాశాలుగా, వైఫల్యాలను విజయానికి పునాదులుగా మలచుకొన్న రామోజీరావు అనితర సాధ్యమైన విజయాలను అందుకున్నారని కొనియాడారు. రామోజీరావు పుట్టినరోజు సందర్బంగా శనివారం స్థానిక శ్రీనివాసరావుతోటలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి అయన జయంతి నివాళు లర్పించారు. పాత్రికేయ రంగంలోనూ ,సినీ, టెలివిజన్ రంగంలోనూ, మరోవైపు పచ్చళ్ళ వ్యాపారంలోనూ ఇలా ఒకదానికొకటి సంభందం లేని రంగాల్లో సైతం అగ్రస్థానాన్ని అందుకోవటం ఒక్క రామోజీరావుకే చెల్లిందన్నారు. ప్రపంచానికే తలమానికంగా రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించిన రామోజీరావు తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నతవ్యక్తన్నారు. రామోజీరావు తెలుగు బాష అభ్యున్నతికోసం తన చివరి శ్వాస వరకు కృషి చేశారన్నారు. రామోజీరావు అందించిన స్ఫూర్తితో తెలుగుభాషను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతీ తెలుగు వాడిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో సోమి ఉదయ్ కుమార్, బండారు రవీంద్ర , నాజర్ వలి , రామిశెట్టి శ్రీను , నందూరి స్వామి , వడ్డె సుబ్బారావు , స్టూడియో బాలాజీ , అలా కాసులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాదిలో జాతీయ పత్రిక దినోత్సవం



బుచ్చియ్యపేట మండల రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): దేశం అభివృద్ధి చెందడంలో విలేకరుల పాత్ర ముఖ్యమైనదని అతిధి దేవోభవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు అరిపాక కామేశ్వరరావు అన్నారు. బుచ్చయ్యపేట మండలంవడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్థానిక అతిథిదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ కే.వి.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పాత్రికేయులు పని చేస్తున్నారన్నారు.స్వాతంత్రోద్యమంలో పత్రికల పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించాయన్నారు.ప్రజలను చైతన్య పరిచాయన్నారు.సంస్థ కార్యదర్శి ఆరిపాక కామేశ్వరరావు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అధ్యాపకులు ప్రభ,ముత్యాలమ్మ, నరసింహమూర్తి,సుధీర్,సునీత,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ లక్ష్మీ




బుచ్చయ్యపేట మండల రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): రైతులు రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీ సూచించారు. శనివారం మండలంలోని ఎల్ బి పి అగ్రహారం గ్రామంలో తహసీల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో రీ సర్వే రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రైతులు హాజరయ్యారు. ఈ సందర్బంగా తహసీల్దార్ లక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లో రీ సర్వే లో జరిగిన పొరపాట్లను సంవరించడానికే ఈ రీ సర్వే, ఇతర భూ సమస్యలు పరిష్కరానికి రెవెన్యూ సదస్సు గ్రామసభ లను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమరాన దాసు, ఎంపీటీసీ యల్లపు జగ్గారావు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్ సత్య రావుకు డాక్టరేట్




బుచ్చియ్యపేట మండల రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): మండలంలోని పొట్టి దొరపాలెంకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ వడ్డి సత్యారావుకు డాక్టరేట్ లభించింది. హైదరాబాద్లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో స్ఫూర్తి ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు సత్యారావుకు డాక్టరేట్ బహుకరించారు.గత కొన్నేళ్ళుగా సత్యారావు విఎస్ఆర్ సేవా సంస్థ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. రోడ్డు పక్కన నిరాశ్రయులకు ఆహారం అందిస్తున్నారు. సత్యారావు సేవలను గుర్తించిన స్ఫూర్తి ఇంటర్నేషనల్ సంస్థ డాక్టరేట్ బహుకరించింది.ఈ సందర్భంగా సత్యారావును పలువురు పెద్దలు అభినందించారు

## అనారోగ్యం తో మాబున్ని మృతి. పలువురు సంతాపం.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ లో సాధారణ కుటుంబంలో జన్మించిన మాబున్ని (55) గత కొన్ని రోజులు నుండి అనారోగ్యం తో ఉండడం తో శనివారం మృతి చెందింది. గ్రామస్తులు ఆమెకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మాబున్నికి ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎవరైనా రాత్రి పూట ట్రైన్ దిగి అనాధలు వస్తే అన్నము పెట్టి ఆదరించేది.గతంలో ఒక కండ్లు లేని అనాధ చనిపోతే ఆయనకు అంతక్రియలు దినాలు చేయించిన ఘనవత చాటుకున్నది మాబున్నిది.మూడేళ్ల అమ్మాయి ట్రైన్ లో దొరుకుతే 18 ఏళ్లు దాటే వరకు పెంచి ఆమె మంచి చెడ్డలు చూసి ఆమెకు మంచి సంబంధం చేసి పెళ్లి కూడ చేసింది.అక్కడ ఈమె ను తెలియని వారి ఎవ్వరు ఉండరు.శనివారం తెల్లవారుజామున కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్లో మరణించడం జరిగింది. మాబున్ని అంత్యక్రియలు శనివారం నిర్వహించడం జరిగింది.

## శభాష్ పురం లో టిడిపి సభ్యత్వాలు..... టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పత్తికొండ శాసనసభ్యులు కేఈ.శ్యామ్ కుమార్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం అన్ని గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు అన్నారు. శనివారం మండలం పరిధిలోని శభాష్ పురం లో టీడీపీ సభ్యత్వ కార్యక్రమం జరిగింది.ఈ సందర్బంగా టిడిపి నాయకులు నారాయణ,శ్రీరాములు, మాట్లాడుతూ టిడిపి హయాంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల ధారణ భక్తాదులకు అన్నదానం బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్)పట్టణంలో మాల ధారణ వేసిన భక్తాదులందరికి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా(సాయి నగర్-పుట్టపర్తి రోడ్డు) ఆలయంలో ఈనెల 17వ తేదీ ఆదివారం నుండి 41 రోజుల దీక్ష వరకు అన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి తెలిపారు.ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మాల ధారణ వేసిన భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ధర్మవరం సినీ దర్శకుడు చంద్రకాంత్ కు ఉత్తమ సినిమా అవార్డు




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్)ఇటీవల జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ బ్యానర్ లో విడుదలైన" సేద్యం సినిమా"గత పది సంవత్సరాలుగా రాయలసీమలో జరిగిన రైతుల ఆత్మహత్యలపై ధర్మవరం పట్టణం ఎర్రగుంటకు చెందిన సినీ డైరెక్టర్ పసుపులేటి చంద్రకాంత్ కు ఇటీవల మద్రాస్ లోని చెన్నై నగరంలో జరిగిన ఎం ఈ ఐ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులో సేద్యం సినిమాకి జాతీయ ఉత్తమ సినిమా అవార్డు లభించిందని పసుపులేటి చంద్రకాంత్ తెలిపారు. అనంతరం చంద్రకాంత్ మాట్లాడుతూ తాను తీసిన సినిమాకు జాతీయ ఉత్తమ సినిమా అవార్డు రావడం తెలుగు జిల్లాలకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలను తీస్తాను అని తెలిపారు.ఈ అవార్డును ఎం ఈ ఐ సంస్థ చైర్మన్ మీదుగా అందుకోవడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నానని సంతోషాన్ని వ్యక్తం చేశారు.తదుపరి డైరెక్టర్ పై చిత్ర బృందము,పలువురు అభినందనలు తెలిపారు.

## క్విజ్ పోటీలో ప్రతిభ చాటిన శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థిని పావని




ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : ఇటీవల ఆంధ్రప్రదేశ్ సిఐడి అధికారులు, ధర్మవరం పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ చట్టాల అవగాహన సదస్సులో నిర్వహించిన క్విజ్ పోటీ యందు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థిని పావని ప్రధమ బహుమతిని గెలుపొందడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి ,ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా కళాశాల లో చదువుతోపాటు క్రీడలు, వివిధ పోటీలకు కూడా తాము విద్యార్థులకు ప్రోత్సహించడం జరుగుతూనే ఉందని తెలిపారు. చదువు తోపాటు సమాజములో ఏవిధంగా మెలగాలి అన్న విషయాలపై తాము తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పావని ను కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ తో పాటు ఏవో రమేష్, అధ్యాపక బృందం, బోధ నేతల బృందం, కళాశాల విద్యార్థులు అభినందిస్తూ జీవితంలో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు

## తల్లి కొడుకుల హత్య దారుణం
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్): తల్లి కొడుకుల హత్య దారుణమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి వీరభద్ర నగర్ కాలనీలో చోటుచేసుకున్న తల్లి కొడుకుల హత్యపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక మనిషిని మరో మనిషి ప్రాణం తీస్తూ హత్య చేయడం దారుణమని అన్నారు. మండలంలో మునుపెన్నడు చోటుచేసుకుని విధంగా తల్లి కొడుకుల హత్య తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. సమాజంలో హింసలకు తావు లేదని అన్నారు. మరోసారి ఇలాంటి అమానుష ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యురాలు జ్యోతి కి అందజేశారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన
## వైద్యం అందించేలా కృషి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే డయాగ్నొస్టిక్ హబ్. పాలాటివ్ కేర్. టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి. ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని. అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.పెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్. వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని. దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని. దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద. అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు స్థలం ఆరోపణలు ఖండిస్తున్నాం

పాపన్నపేట, మండల రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్):మండల పరిధిలోని మిన్ పూర్ గ్రామంలో మసీదు స్థలం ఎటువంటి ఆక్రమణకు గురికాలేదని ఆ గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు అన్నారు.శనివారం వారు పాపన్నపేటలో మాట్లాడారు.మసీదుకు ఉన్న స్థలంలోనే కొత్త నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.అందుకు పూర్తి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.మసీదు స్థలాన్ని ఆక్రమించారు అని ఆరోపించడం పూర్తి అవాస్తవమని తెలిపారు.గ్రామం లోని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.వారి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు.

## పుస్తకం.. అక్షర సంపద



రెంటచింతల, మండల రిపోర్టర్-శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పుస్తకం అక్షర సంపదని స్థానిక గ్రంథాలయ అధికారి ఆర్ రాజ కిషోర్ పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లూథరన్ గర్ల్ హై స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ పితామహులైన అయ్యంకి వెంకటరమణయ్య, ఆర్ఎస్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలువేసి వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సూచించారు. గ్రంథాలయంలో అన్ని విషయాలపై పుస్తకాలు అందుబాటులో ఉన్నందున ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. పుస్తకాల పఠనంతో పోటీ పరీక్షలకు హాజరు అయ్యేందుకు అవకాశం ఏర్పడి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడి, భవితకు ఉపయోగకరంగా ఉంటుందని ఇలాంటి అవకాశాలు సద్వినియోపరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సందేశ్ కుమార్,లూథరన్ గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, గ్రంథాలయ సిబ్బంది కమల తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో విషాదం.. కార్తీక స్నానం లో అపశృతి

- నదిలో పుణ్యస్నానాలకు వెళ్లిన భార్య మృతి, భర్త గల్లంతు



రెంటచింతల, మండల రిపోర్టర్-శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్): పవిత్ర కృష్ణా నదిలో కార్తీక స్నానమాచరించడానికి వెళ్లిన దంపతులు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయిన విషాద ఘటనలో భార్య మృతి చెంది, భర్త గల్లంతైన దుర్ఘటన శనివారం తెల్లవారుజామున మండల పరిధిలోని శైవక్షేత్రం సత్రశాలలో చోటుచేసుకుంది. పవిత్ర కార్తీక మాసంలో పుణ్యస్నానాలు ఆచరించడానికి భక్తులు సమీప నదులకు వెళుతున్న క్రమంలో రెంటచింతల లోని బొడ్డపాటి వారి వీధిలో నివాసం ఉంటున్న నీలా సత్యనారాయణ (62) తన భార్య పద్మావతి (55) తో కలిసి మల్లికార్జున స్వామిని దర్శించేందుకు శనివారం తెల్లవారుజామున మోటార్ వాహనం పై ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలకు పయనమై పవిత్ర కృష్ణా నదిలో కార్తీక స్నానం చేసేందుకు ఉపక్రమించారు. భార్య స్నానమాచరిస్తూ నీటిలోకి జారిపోయింది . ప్రవాహంలో భార్య కొట్టుకుపోవడం గమనించిన భర్త సత్యనారాయణ ఈదుకుంటూ ఆమెను కాపాడపోయి నదీ ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యారు. ఇది గమనించిన తోటి భక్తులు జాలర్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టగా పద్మావతి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు గాలింపు చర్యల్లో భర్త సత్యనారాయణ ఆచూకీ లభ్యం కాలేదు. దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలిద్దరూ వివాహితులు కాగా కుమారుడు హైదరాబాదులో బీటెక్ పట్టభద్రుడై టాటా కన్సల్టింగ్ సర్వీసెస్ లో ఉద్యోగి. ప్రమాద ఘటనపై ఆర్యవైశ్య సంఘ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చారు.

## ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు



సంతమాగులూరు:(శుభోదయం న్యూస్ ):కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు.. కార్యక్రమంలో పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి జ్యోతిర్మయి, విద్యాశాఖ అధికారి దినేష్ కుమార్, పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీలక్ష్మి, ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు బి.కృష్ణారెడ్డి, అంగలకుదుటి కోటేశ్వరరావు,,ఎం సుబ్బారావు, షేక్ నాగూర్ వలి, బాలాంజనేయులు, భీమవరపు మారుతి సుబ్బారావు, ఏపీయూడబ్ల్యూజే బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల సుబ్బారావు, బి వెంగళరెడ్డి, ఓర్సు ఏడుకొండలు, 108 ఖాదర్ మస్తాన్ విద్యాలయ బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నరసరావుపేట భావన కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య




నరసరావుపేట: (శుభోదయం న్యూస్ ):పల్నాడు జిల్లా కళాశాల హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని అనూష ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థి అనూష బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామం నుంచి ఇంటర్మీడియట్ చదువు కోసం నరసరావుపేట వచ్చింది. క్షతగాత్రురాలైన విద్యార్థిని హుటాహుటిన నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పరవాడ గ్రామంలో జోరుగా బెల్ట్ షాపులు
## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో హెూరా హెూరీగా బెల్ట్ షాపులు.. ఉదయాన్నే మద్యం అమ్మకాలు... పరవాడ గ్రామంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పనికి పోకుండా ఈ బెల్ట్ షాపుల దగ్గరే చిందులు వేస్తున్నారు. వాళ్ళ ఫ్యామిలీని తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు. అధికారుల తీరుపై కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది కుటుంబాలు కూడా వీధిన పడుతున్నారు. పరవాడ గ్రామంలో బెల్టు షాపుల దందా : ఆరు కాసులు'గా తయారైంది. ఈ దందా దర్జాగా సాగుతోంది. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి కానించి సినిమా హాల్ సెంటర్ పరవాడ గ్రామంలో అలాగే మండల రెవెన్యూ సమీపంలో దగ్గరలో ఈ కిరాణా షాపుల్లో ఎక్కువగా మద్యం అమ్మకాలు నేరుగా వైన్ షాపులు వారే బెల్ట్ షాపుల వారికి విక్రయిస్తున్నారు. ప్రతి ఒక్క వైన్స్ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఇదే తీరు .కానీ. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన నిబంధనలు పక్కన పెట్టేసి ఇష్టసారంగా బెల్టు షాప్ లో అమ్మకాలు జరుపుతున్నారు. ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి. ఆదేశాలను పక్కన పెట్టేసి వ్యాపారం సాగిస్తున్నారు. అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అందుకే ఎవరికి హెూరు యమునా తీరు అని సగటుగా మిగిలిపోయింది.ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో, సొంత ఇళ్లల్లో పెట్టుకొని మరీ కనిపిస్తాయి. గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇంచుమించూ పరవాడ గ్రామంలో మద్యం దుకాణాలు ఊరంతా ఉన్నాయి. ఇక్కడ యువత పూర్తిగా మద్యం మత్తులో బానిసలై బంగారు భవిష్యత్తుని కోల్పోతున్నారు. యువతే నేటి ప్రపంచానికి పునాది అనే పదానికి పూర్తిగా విరుద్ధంగా యువత మద్యం మత్తులో ఊగుతున్నారని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. వైన్స్ యాజమాన్యం మాత్రం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడేలా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెల్టు షాపులను కట్టడి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## వికలాంగ పత్రికా సోదరు నీకి బియ్యం బస్తా వితరణ



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని మాధవరం వన్ గ్రామంలో శ్రీమతి విజయ వారి నాన్న కీర్తిశేషులు కొండలరావు గారి జ్ఞాపకార్థం మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలు లేక ఇబ్బందులు పడుతున్న, ఒక నిరుపేద పాత్రికుడు మల్లేష్ శనివారం జాతీయ పత్రిక దినోత్సవం రోజున 25 కేజీల బియ్యం బస్తానిరుపేద పాత్రికేయునికి అందజేయడం జరిగిందని వారి కి మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వరు రవిశంకర్ ఆధ్వర్యంలో బియ్యం బస్తా అందజేయడం జరిగిందన్నారు ఈ సమస్త తరపున కృతజ్ఞతలు తెలుపుతూ వారి నాన్నగారికి కీర్తిశేషులు కొండలరావు గారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వరు రవిశంకర్ మరికొందరు పాల్గొన్నారు.

## పరవాడ గ్రామంలో స్వచ్ఛభారత్ ఏదీ..?
## పంచాయతీ అధికారులు ఎక్కడ..??



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో .(శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో స్వచ్ఛ భారత్ ఏది?.... పంచాయతీ అధికారుల నిర్లక్ష్య దోరణి.. చెత్తా, కాలవలు వల్ల దోమలు, విషపురుగులు ప్రబలి ప్రజలు ఆషజ్వరాలకు లోనవుతారు నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు .గ్రామ కంఠంలో ఉన్న గ్రామ సెక్రటరీ విధానాలన్నీ పక్కన పెట్టేసి.హ్యాపీగా దర్జాగా పక్క వ్యవహారాలు సాధిస్తున్నారు గ్రామం భద్రత గురించి కనీసం పట్టించుకోవడం మానేశారు ప్రజా సమస్య కూడా పక్కన పెట్టేశారు వీధుల్లో చెత్త చెదారం మురికి కాలవ శుభ్రంగా ఉన్నాయా లేదా క్లీనింగ్ చేస్తున్నారా లేదా అని పట్టించుకోవడం మానేశారు కనీసం గ్రామంలో బీ సింగ్ కూడా వేయడం లేదు వారానికి ఒకసారి పొగ గొట్టం వీధుల గుండా వదలాలి అది కూడా చేయడం లేదు అంతేకాకుండా తాగునీటి వాటర్ ట్యాంకు క్లీనింగ్ చెయ్యట్లేదు టాప్ లు ద్వారా చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు .దీనివల్ల మలేరియా డెంగు జ్వరాలు బారిన పడుతున్నా కనీసం గ్రామ సమస్యలు సెక్రటరీ అలాగే ప్రజా ప్రతినిధి పట్టించుకోలేదని ప్రజల ఆరోపిస్తున్నారు .పంచాయతీ నిధులు ఏమైపోతున్నాయని పంచాయతీ నిధులు వచ్చినటువంటి గ్రామానికి ఎంత అభివృద్ధి పరుస్తున్నారని తెలియజేయాలని ప్రజా సంఘాలు నిలదీస్తున్నారు ఎప్పటి చూసినా పంచాయతీ సెక్రటరీ మాత్రం పంచాయతీ పరిగణన లేక మండల పరిషత్ కార్యాలయంలో చుట్టే తిరుగుతున్నారని ఆరోపణ వస్తున్నాయి గ్రామ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజా సంఘాలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.



## చింతం వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్చార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్, జి. ప్రసాదరావు(శుభోదయం న్యూస్): చంద్ర శేఖర పురం మండలం ఏకనాపురం లో చింతం గురవయ్య బాలగు రవమ్మల కుమారుడు చింతం గురుబాబు వెడ్స్ గురు నాగేశ్వరి ల వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధువుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య.గురు రాజా,బుర్రాజు వెంకటేశ్వర్లు,ఎనుముల నారాయణ,పులి ఆదినారాయణ,సత్తి పిచ్చయ్య, బోయమడుగుల సర్పంచ్ బోట్ల చిరంజీవి, బొమ్మను పోయిన నారాయణ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు, వైసీపీ నాయకులు వాకమల్లు రాజశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు గొబ్బెల్ల శ్రీను, దేవదానం బక్క భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత, ఒకరు అరెస్టు



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని, వంతాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిల్స్ స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ శనివారం మాట్లాడుతూ అక్రమ మద్యం జోరుగా విక్రయిస్తున్నట్లు మాకు రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వంతాటిపల్లి గ్రామ సమీపన అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 10 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని బద్వేల్ కోర్టుకు హాజరు పరిచామని అన్నారు ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ స్క్వాడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై, అమీర్ ఖాన్ భాష సిబ్బంది పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే
## కొనుగోలు చేయాలి : అదనపు కలెక్టర్ డి. వేణు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) :శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని. ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ సుబ్బయ్య గారి
## హెూటల్ ను సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు




స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఫేమస్ అయిన కాకినాడ సుబ్బయ్య హెూటల్ ను విజయవాడలో సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు..తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరు ఉన్న కాకినాడ సుబ్బయ్య గారి హెూటల్ లో జెర్రీ కలకలం ఒక వ్యక్తి భోజనంలో దర్శనమిచ్చిన జెర్రీ అదే సమయంలో హెూటల్లో భోజనం చేస్తున్న కేంద్ర మానవ హక్కుల కమిషన్ ఇన్చార్జి చైర్మన్ విజయభారతి నయాని .కాకినాడ సుబ్బయ్య హెూటల్ నిర్వాహకుల తీరుపై సీరియస్ అయిన విజయభారతి.ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసిన కేంద్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ విజయభారతి.తనిఖీలు చేసి సుబ్బయ్య హెూటల్ ను సీజ్ చేసిన అధికారులు.శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిన అధికారులు.

## నారా వారి కుటుంబంలో మరో విషాదం




స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): సీఎం చంద్రబాబు గారి సోదరుడు అయ్యిన నారా రామూర్తి నాయుడు మృతి చెందారు.నారావారి పల్లిలో జరగనున్న రామ్మూర్తి నాయుడు గారి అంత్యక్రియలు.తిరుపతి సమీపంలోని నారావారి పల్లెలో అంత్యక్రియలు.సీఎం చంద్రబాబు సోదరుడు కన్నుమూత....ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య కారణాలతో చికిత్స తీసుకుంటున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్లో మరణించారు. 1994-99 మధ్య చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. రామ్మూర్తి కుమారుడే టాలీవుడ్ నటుడు నారా రోహిత్.

## ఆధునిక బోధన మరియు అభ్యాసంలో విశిష్టత" అవార్డు



స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి,(శుభోదయం న్యూస్): విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎ) లోని ఇన్నోవేషన్స్ అండ్ స్టార్టప్ సెంటర్ అధిపతిగా బాధ్యత నిర్వహిస్తున్న డా. ఏ. సంపత్ దక్షిణ మూర్తి గారికి 2024 సంవత్సరానికి గాను "ఆధునిక బోధన మరియు అభ్యాసంలో విశిష్టత" అవార్డు లభించింది. ఈ పురస్కారం ఆయన బోధన, అభ్యాస విధానాలలో చేసిన వినూత్న ప్రయోగాలు మరియు విద్యార్థులకు అందించిన ప్రత్యేక శిక్షణకు గుర్తింపుగా అందజేయబడింది.ఈ అవార్డును నవంబర్ 15, 2024న విశాఖపట్నంలోని "ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్" హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో డా. టి. అనిల్ కుమార్, జోన్-1 ప్రాంతీయ ఉపాధి అధికారి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ తరఫున ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డర్కామ్ మీడియా నిర్వహించింది.డా. సంపత్ దక్షిణ మూర్తి గారి విజయం విద్యాసంస్థలలో బోధన మరియు నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను స్ఫూర్తిగా నిలిపింది.

## అర్హులైన వారికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చి.. పక్కా ఇల్లు కట్టించి ఇస్తాము : సియం చంద్రబాబు

స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్.): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణం విషయంలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అర్హులైన వారికి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చి.. పక్కా ఇల్లు కట్టించి ఇస్తామని ప్రకటించారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పూర్తి చేసి.. డిసెంబరులో లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. కొప్పర్తి, నక్కపల్లిలో పారిశ్రామిక జోన్లు ఏర్పాటు కోసం పదివేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.వైసీపీ పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్న చంద్రబాబు.. వాటిని గాడిన పెడుతున్నట్లు చెప్పారు. అందుకే అన్ని పనులు ఒకేరోజు చేస్తామని చెప్పడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా గతేడాది కంటే ఎక్కువ బడ్జెట్ ప్రవేశపెట్టామన్న చంద్రబాబు.. ఇబ్బందికరమైన పరిస్థితుల్లోనూ మంచి బడ్జెట్ తెచ్చామన్నారు. కూటమి మీద నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.మరోవైపు గత ఐదేళ్ల పాలనలో ఏపీలో వినూత్నమైన రీతిలో దోపిడీ జరిగిందన్న సీఎం చంద్రబాబు నాయుడు.. వైసీపీ చేసిన తప్పులు, అప్పులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాపంగా మారాయన్నారు. అమరావతిని.అడ్డుకున్నారని.. పోలవరాన్ని దెబ్బతీశారని.. స్కామ్ల కోసం స్కీమ్లు అమలు చేశారంటూ ఆరోపించారు. వైసీపీ విధానాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ఏపీ పోగొట్టుకుందన్న చంద్రబాబు నాయుడు.. ఇసుక, మద్యం విధానాల్లోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఉచితంగా లభించే ఇసుకపై వ్యాపారం చేశారని.. మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారని మండిపడ్డారు. చివరకు చెత్త పైనా పన్ను వేశారంటూ చంద్రబాబు విమర్శలు గుప్పించారు.మరోవైపు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ విశాఖపట్నం రుషికొండలో. రూ.431 కోట్లతో ప్యాలెస్ నిర్మించారని చంద్రబాబు ఆరోపించారు. రుషికొండ ప్యాలెస్ను చూస్తే తనకే కళ్లు తిరిగాయని.. ప్రజాధనంతో ఇంత పెద్ద ప్యాలెస్ కడతారా అని అనిపించిందన్నారు. వైసీపీ అనుసరించిన విధానాల కారణంగా ఏపీ అప్పుల కుప్పగా మారిందన్న చంద్రబాబు.. ఇప్పటి వరకు రూ.9,74,556 కోట్లు అప్పు ఉన్నట్లు తేలిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు రాక.. పారిశ్రామిక రంగం దెబ్బతినిందన్న చంద్రబాబు నాయుడు.. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. తన వద్ద డబ్బులు లేకపోయినా.. సరికొత్త ఆలోచనలు ఉన్నాయని.. వాటిద్వారా సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చంద్రబాబు చెప్పారు.

## యాడికి మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



యాడికి నవంబర్ 16 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండలంలోని ఎరువుల దుకాణాలను తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు చంగల్ రాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాలలో లైసెన్సులు, స్టాకు వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల ద్వారా ఎరువుల కొనుగోలు జరుగుతున్నాయా ? లేదా? అన్నకోణంలో విచారణ చేశారు. కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు రైతులకు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, విరుద్ధంగా ఎవరైనా డీలర్లు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాష పాల్గొన్నారు.

## నవంబర్ 21న గోదావరిఖని లో జరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : తేది16-11-2024. రోజున గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో వామ పక్ష పార్టీల సమావేశం జరిగింది.రామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో 2024 నవంబర్ 21న. గోదావరిఖని లో జరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా సిపిఐ.జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సీపీఎం. జిల్లా కార్యదర్శి వై యాకయ్య, సీపీఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న,సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సీపీఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండేటి మల్లేశం.లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ,ప్రజల మధ్య భావోద్వేగాలనీరెచ్చగొడుతుందని వారు అన్నారు.మతం వ్యక్తిగతమని, కానీ మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని వారు అన్నారు. కులం ,మతం, ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని అన్నారు.తెలంగాణ లోని మానస పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి మతసామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం,కులో న్మాదం, రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల పార్టీల పిలుపులో భాగంగా గోదావరిఖనిలో జిల్లా వానపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే మతోన్మాద వ్యతిరేక ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు గౌతం గోవర్ధన్, చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఐ కృష్ణ,ఈ నరేష్, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఎం దుర్గయ్య,ఎడ్ల రవికుమార్, వైకుంఠం దితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి




కనిగిరి, రిపోర్టర్ - జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి ప్రాంత సమస్యలపై శనివారం కనిగిరి శాసన సభ్యులు %ణతీ% ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమయం ఇచ్చిన ఎనిమిది నిముషాలలో కనిగిరి సమస్యలపై మాట్లాడి సభ దృష్టికి తీసుకవచ్చారు. 2014 -19లో మంజూరైన రోడ్లకు 2021లో టెండర్లు పిలిచి పనులు ప్రాంభించగా ఆవి నేటికి పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంకు కనిగిరిలో రోడ్డుకు టెండర్లు పిలిచారని, 55 కిలోమీటర్ల రహదారిని అక్కడక్కడ నాణ్యత లేకుండా పనులు చేశారని అన్నారు.55 కిలోమీటర్ల పొడవైన ఓబి రోడ్డు లో 35 కిలోమీటర్లు కనిగిరి నియోజకవర్గంలో ఉండగా 7 కిలోమీటర్లు మాత్రమే పూర్తయిందని మిగతాది ఇంకా నిర్మాణంలోని ఉందని ఆయన అన్నారు.ఈ రోడ్డు నిర్మాణ కంపెనీకి అరియర్ బిల్లులు చెల్లించినా వారు పనులు చేయడం లేదని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కనిగిరిలో గ్రీన్ఫీల్డ్ హైవే, అలాగే అనంతపురం సింగరాయకొండ హైవే మంజూరు కావడం ఆనందదాయకం అని అన్నారు.ఐతే కనిగిరి,పామూరు సి ఏస్ పురం ప్రాంతాల్లోని ఆర్ అండ్ బి రోడ్లు ఎటువంటి మెయింటెనెన్స్ లేకపోవడంతో దారుణంగా తయారయ్యాయని ఆయన పేర్కొన్నారు.కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నందువల్ల కనిగిరి ప్రాంత ప్రజలు కిడ్నీ రోగాలు, కాళ్లు వంకర్లు పోవడం,గార పండ్లు వంటి మానసిక రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.1916- 19న కనిగిరిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించినా గత ఐదు సంవత్సరాలుగా దానిమీద ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా మారిందని అన్నారు. సాగు త్రాగునీరు త్వరితగతిన కనిగిరి ప్రాంత ప్రజలకు రావాలంటే పాలేరు, మోపాడు వంటి రిజర్వాయర్లకు వెలుగొండ నీటిని అను సంధానం చేసి ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని ఆయన కోరారు.భూసేకరణలో రైతులు చిన్నచిన్న ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు. 2014లో నిమ్జ్ కారిడార్ ను 46 వేల కోట్ల రూపాయలతో, 5 వేల ఎకరాల్లో ,ఐదు లక్షల మందికి జీవనోపాధి కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం దానిమీద ఎటువంటి చర్య తీసుకోపోవడంతో అది అమలు కాలేదని అన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి రాగానే ఈ ప్రాంతంలో వృధా భూములు గుర్తించి రిలయన్స్ సంస్థ బయోగ్యాస్ ఆధారిత ఇండస్ట్రీని ప్రతిపాదించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ కు ధన్యవాదాలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే వెనుకబడిన కనిగిరి నియోజకవర్గంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి ఇక్కడ వృధా భూమిని గుర్తించి,వివరాలు తెలపడం ద్వారా,గ్యాస్ ఆధారిత పరిశ్రమను ప్రతిపాదించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్రలో భాగంగా కనిగిరికి వచ్చిన యువ నాయకులు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇక్కడ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, కనిగిరి ప్రాంతంలో లక్షల ఎకరాల పొలం ఖాళీగా ఉందని, వెనుకబడిన ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ముందుకు వచ్చి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని గత ప్రభుత్వం దానిని జాతికి అంకితం చేస్తున్నామని ఉదరగొట్టిందని, అయితే ఇటీవల మంత్రులు స్వామి,గొట్టిపాటి రవికుమార్ నిమ్మల రామానాయుడు ఈ ప్రాజెక్టును సందర్శించినప్పుడు అక్కడ టన్నెల్ వర్క్ చాలా అపరిష్కృతంగా ఉందని గుర్తించారని, ఒకవేళ పొరపాటున టన్నెల్ ద్వారా నీరు గనుక బయటకు వస్తే చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడతాయని ఆయన అన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 390 కోట్ల నిధులను వెలుగొండ కేటాయిస్తూ బడ్జెట్ విడుదల విడుదల చేయటం హర్షనీయమని అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ కనిగిరి ప్రాంతంలో బయో గ్లాస్ ప్లాంట్ ను ఏర్పాటుకు సిద్ధమవగానే, సంబంధిత అధికారులు స్థల సేకరణ పనుల్లో మునిగిపోయారని, ఇక్కడ పరిశ్రమంలో నెలకొల్పేందుకు చురుగ్గా పనులు చేయటం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. శాసనసభ లో కనిగిరి ప్రాంత సమస్యలపై ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడటం హర్షణీయమని ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## గన్ను కన్న పెన్ను గొప్పదని తెలిపే అవాల అద్భుత చిత్రం విలేకరులకు అంకితం ఇచ్చిన: రామకోటి రామరాజు




హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ):జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని అరచేతిలో కలం, మైకు పట్టుకునే చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి నిప్పులాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకరులందరికి ఈ చిత్రం అంకితం ఇచ్చానన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులన్నారు. నిజాన్ని నిర్భయంగా నిశ్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూన్న మహా నీయులు పాత్రికేయులన్నారు.

## ప్రతినెలా ఒక లక్ష 15 వేల రూపాయలు వేతనం తీసుకుంటూ ప్రైవేటు ఉద్యోగం



యాడికి, నవంబర్ 16 మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): గత ఐదు సంవత్సరాలుగా యాడికి మండలం రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్వో గా పని చేస్తున్న కే లక్ష్మన్న అనే వ్యక్తి డిప్టేషన్ పేరిట అనధికారికంగా జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఉంటూ విధులకు సక్రమంగా హాజరుకాకుండానే ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వ స్థలాన్ని దుర్వినియోగపరుస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భక్తుల కోదండరామిరెడ్డి శనివారం నాడు ఇక్కడ విలేకరుల సమావేశంలో ఆరోపించారు. జిల్లా పర్యటనలో భాగంగా కోదండరామిరెడ్డి యాడికి మండలంలోని రాయల చెరువు యాడికి వివిధ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి లక్ష్మన్న అనే వ్యక్తి వస్తున్నాడా లేడా అని సిబ్బందితోపాటు ప్రజలను వాస్తవాలను విచారించి జిల్లా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేసి కే లక్ష్మణపై సమగ్ర విచారణ జరపవలసిందిగా డిమాండ్ చేశారు. యాడికి మండల ప్రజలు ఇంతవరకు ఒక్కరు కూడా కే లక్ష్మన్నను చూడలేదని తమ అసోసియేషన్ తరపున నిజనిర్ధారణ కమిటీ సమక్షంలో జరిపిన విచారణలో ప్రజలు చెప్పారన్నారు. శనివారం నాడు వారు ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు పలు గ్రామాలను సందర్శించి తాము నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారించగా లక్ష్మన్న పేరు కూడా పిఎస్సి లో కూడా వినలేదన్నారు. డ్రాయింగ్ డ్రా ఆఫీసర్ డిడిఓ దేవరాజ్ ని శనివారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెళ్లి ప్రశ్నించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.భ్రమరాంబిక దేవి గడచిన ఐదు మాసాల క్రిందట తనకు మౌలికంగా ఫోన్ చేసి కే లక్ష్మణ సేవలు అనంతపురం డిఎం మండే హెచ్ ఓ ఆఫీస్ లో అవసరమని రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లక్షమన్న రాకపోయినా నెల జీతం ఇవ్వమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నందున మౌలికంగా తాము నెలనెలా లక్ష 15 వేల రూపాయలు లక్ష్మన్నకి జీతం కింద ఇవ్వడం జరిగిందన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఎస్సై కి గాయాలు



మాచర్ల, ప్రతినిధి( వేల్పుల చిన్న గురవయ్య ) (శుభోదయం న్యూస్ ):: రోడ్డు ప్రమాదంలో నాగార్జునసాగర్ ఎస్సై షేక్ మొహమ్మద్ షఫీ, హొంగార్డు నాగెండ్ల బ్రహ్మం లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని నరసరావుపేట జిబిఆర్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు హాస్పటల్లో క్షతగాత్రులను పరామర్శించారు.

## కొడుకు పుట్టినప్పటికీ పెర్త్ టెస్ట్‌కు దూరంగా రోహిత్ శర్మ.. కారణం ఇదే !



పెర్త్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు మ్యాచ్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది.బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి మ్యాచ్ నవంబర్ 22 నుంచి ఆప్టస్ స్టేడియంలో జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆడడం లేదు. టెస్టుకు వారం రోజుల ముందు రోహిత్ శర్మకు ఓ శుభవార్త వచ్చింది. భారత కెప్టెన్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం అతడి జీవితంలో రానే వచ్చింది. రోహిత్ భార్య నవంబర్ 15 శుక్రవారం నాడు మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విధంగా రోహిత్, రితిక రెండోసారి తల్లిదండ్రులు అయ్యారు.భారత కెప్టెన్ రోహిత్ తన కొడుకు పుట్టిన శుభవార్తను నవంబర్ 16 శనివారం సోషల్ మీడియా పోస్ట్ ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. ఈ వార్తను రోహిత్ ప్రకటించడంతో అభిమానుల నుంచి భారత కెప్టెన్‌కు అభినందనల పరంపర మొదలైంది. ఈ వార్త తర్వాత, కెప్టెన్ రోహిత్ త్వరలో ఆస్ట్రేలియా చేరుకుని పెర్త్ టెస్టులో ఆడగలడని భావించారు. అయితే ఇప్పుడు రోహిత్ ఈ మ్యాచ్‌లో ఆడడం లేదని తేలిపోయింది.భారత కెప్టెన్ తొలి టెస్టు మ్యాచ్‌లో ఆడడని బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియా తన నివేదికలో వెల్లడించింది. తన కొడుకు పుట్టిన తర్వాత, రోహిత్ తన కుటుంబంతో చాలా ప్రత్యేకమైన సమయాన్ని గడపాలని కోరుకుంటున్నాడని, అక్కడ అతను తన కొడుకుతో పాటు అతని భార్య రితికను చూసుకోవడంపై దృష్టి సారిస్తాడని ఈ నివేదికలో పేర్కొన్నారు. బీసీసీఐ కూడా అతడి పరిస్థితిని అర్థం చేసుకుంది. భారత కెప్టెన్ నిర్ణయాన్ని గౌరవిస్తుంది.రోహిత్ కనీసం వచ్చే ఒకటిన్నర వారం పాటు ఆస్ట్రేలియాకు వెళ్లడం లేదు, అందుకే మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడడం లేదు. రోహిత్ తన రెండో బిడ్డ పుట్టిన తేదీ పెర్త్ టెస్టుకు దగ్గరగా ఉందని కొన్ని వారాల క్రితం బోర్డుకు తెలియజేశాడు. ఇక రోహిత్ రెండో టెస్టు మ్యాచ్ నుంచి టీమిండియాకు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. సిరీస్‌లోని రెండో టెస్టు అడిలైడ్‌లో డిసెంబర్ 6 నుంచి జరగనుంది. ఇది డే-నైట్ టెస్ట్ మ్యాచ్. పెర్త్ టెస్టులో రోహిత్ లేకపోవడంతో వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహిస్తాడు. అయితే ఓపెనర్‌ను ఎంపిక చేసుకోవడం టీమ్‌ఇండియా ముందున్న అతిపెద్ద సవాలు. ఈ బాధ్యత కేఎల్ రాహుల్‌కు దక్కుతుందా లేక అభిమన్యు ఈశ్వరన్‌కు దక్కుతుందా అనే దానిపైనే దృష్టి ఉంది.

## జో బైడెన్‌లాగే ప్రధాని మోదీకి మతిపోయినట్లుంది



ముంబై: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శనివారం ప్రధాని నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ లాగే ప్రధాని మోదీక జ్ఞాపకశక్తి కోల్పోతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాట్లాడే విషయాలపై మాత్రమే మోదీ తరుచూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్‌మాట్లాడుతూ.. బిడెన్ (81) పొరపాటున ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌గా పరిచయం చేసిన సంఘటనను ప్రస్తావించారు. 'ప్రధానిమోదీ ప్రసంగం విన్నట్లు మా సోదరి ప్రియాంక నాతో చెప్పింది. ఆయన ఆ స్పీచ్‌లో కాంగ్రెస్ ఏం మాట్లాడుతుతోందే దానిపైనే మోదీ మాట్లాడుతున్నారు. నాకు తెలిసి ఆయనకు జ్ఞాపకశక్తి తగ్గిపోయిందేమో.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వస్తే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చారని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తప్పుగా అన్నారు. అతను తన జ్ఞాపకశక్తిని కోల్పోయాడు. అలాగే మన ప్రధాని కూడా జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారు. గత ఏడాది కాలంగా నా ప్రసంగాల్లో రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోందని చెబుతున్నా.. కానీ కాంగ్రెస్ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మోదీ చెబుతున్నారు. దీనిపై ప్రజలు ఆగ్రహిస్తున్నారని తెలిసి ఇప్పుడు ఆయన నేను రాజ్యాంగంపై దాడి చేస్తున్నాను అని అబద్ధాలు చెబుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని రద్దు చేస్తామని లోక్‌సభలో కూడా చెప్పాను. కానీ మోదీ ఇప్పటికీ రాహుల్ గాంధీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబుతున్నారు. అందుకే ఆయన జ్ఞాపకశక్తి కోల్పోయారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏపీ, తెలంగాణకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గుడ్‌న్యూస్



**అమరావతి,:** తెలుగు రాష్ట్రాలకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గుడ్‌న్యూస్ చెప్పింది. తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం నుంచి త విమాన సర్వీసులను గణనీయంగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నగరాల నుంచి వారానికి 13 విమాన సర్వీసులు నడుస్తుండగా. వాటిని 250కి అంటే 45 శాతం అధికంగా పెంచుతున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది. విశాఖపట్నం, విజయవాడ, గ్వాలియర్ నుంచి హైదరాబాద్ నేరుగా సర్వీసులు అందుబాటులోకి వస్తాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరు, కొచ్చికి సర్వీసులు పెరగనున్నట్లు తెలిపింది. సర్వీసుల పెంపు ఈ ప్రాంతాల వారికి సౌకర్యవంతంగా ఉంటుందని ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అంకుర్ గార్గ్ తెలిపారు. ప్రతివారం 200 సర్వీసులతో తమ నెట్‌వర్క్‌లో హైదరాబాద్ మూడో అతిపెద్ద కేంద్రం ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి నేరుగా 17దేశీయ విమానాశ్రయాలకు, సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన ఎయిర్ పోర్టులకు సర్వీసులు నిర్వహిస్తున్నట్లు గార్గ్ తెలిపారు.కలంకరి -ప్రేరేపిత లివరీని కలిగి ఉన్న మా కొత్త విమానం.. తెలుగు మాట్లాడే ప్రాంత గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడానికి మా అంకితభావాన్ని నొక్కి చెబుతుందని ఆయన అన్నారు. ఇక, విజయవాడ నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఒక్కటే అంతర్జాతీయ సర్వీసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి ప్రతి వారం 28 విమాన సర్వీసులను దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఎయిర్ ఇండియా నడుపుతోంది. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఈ శీతాకా సీజన్‌లో ఎయిర్ ఇండియా 400 రోజువారీ విమాన సర్వీసులు నిర్విం‌చనున్నట్లు పేర్కొంది. గత ఏడాది ఇదే సీజన్లో 325 రోజువారీ సర్వీసులు నిర్వహించడం గమనార్హం.

## నడ్డా, ఖర్గేలకు ఈసీ లేఖ.. కీలక ఆదేశాలు



ఢిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం ఇటీవల ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఈసీ స్పందించింది. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల బీజేపీ ఫిర్యాదు చేసింది. మరో వైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా కోడ్ ఉల్లంఘించారంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ(సోమవారం) మధ్యాహ్నం ఒంటిగంట లోపు అధికారికంగా వివరణ ఇవ్వాలంటూ ఆ పార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ఈసీ ప్రస్తావిస్తూ.. ఇతరులకు ఆదర్శంగా మెలగాలంటూ హితవు పలికింది. ఎన్నికల ప్రచార సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా పాటించాల్సిందేనని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తు చేసింది.

## మూసీ బాధితులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా



**హైదరాబాద్, :** హైదరాబాద్ లో బీజేపీ చేపట్టిన మూసీ నిద్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంబర్ పేట నియోజకవర్గం గోల్నాకకు చేరుకున్నారు. తులసిరాంనగర్ బస్తీలో పర్యటిస్తూ.. బాధితులు, స్థానికులతో మాట్లాడుతున్నారు. మూసీ బాధితులకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి వారికి భరోసా ఇస్తున్నారు. రాత్రికి బస్తీ వాసులతో కలిసి భోజనం చేయనున్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఆ తరువాత అక్కడే నిద్ర చేయనున్నారు. తులసీరాంనగర్ లో ఇంటింటికి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు కిషన్ రెడ్డి. పేదల ఇల్లు కూల్చకూడదు. పేదలను ఇబ్బంది పెట్టకుండా అఖిల పక్ష సమావేశం పెట్టి మూసీ నదివాసుల సమస్యలను పరిష్కరించాలి. సీఎం రేవంత్ రెడ్డి వేసిన సవాల్ ను స్వీకరించి ఇవాళ రాత్రి పలు ప్రాంతాల్లో మూసీ నది ప్రాంతంలోనే నిద్రిస్తున్నట్టు తెలిపారు. మూడు నెలలు మూసీ ప్రాంతంలో ఉండేందుకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి తన సవాల్ ని స్వీకరిస్తారా..? అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ ని విరమించుకుంటే తాను మూడు నెలలు బస్తీల్లో ఉండేందుకు సిద్ధం అని సవాల్ చేశారు.

# తిరుమల దృశ్య కావ్యం



తూర్పున ఏర్పేడు నుంచి పడమరలో తలకోన వరకు, దక్షిణంలో తిరుపతి నుంచి ఉత్తరంలో కోడూరు దాకా వ్యాపించిన శేషాచలం అడవులను జల్లెడ పట్టాలని నా చిరకాల వాంఛ. ముప్పై ఏళ్ల కింద ఒకసారి, పాతికేళ్ల క్రితం మరోసారి తలకోనలో మునకలేయడంతో అట్టడుగుకు పోయిన కోరిక ఈ మధ్యకాలంలో కావాల్సినంత సమయం దొరకడంతో అంతరాంతరాల్లో దాగిన కోరిక మళ్ళీ ఈ మధ్య నసపెడుతోంది. ఇలాంటి తరుణంలో రాఘవశర్మ గారు రాసిన ' తిరుమల దృశ్య కావ్యం ' పుస్తకం నాకు అందింది. చదవకుండా ఎలా ఉండగలను? ఏకబిగిన చదవడం పూర్తి చేశాను. మన దేశంలో భక్తులే ఎక్కువ కాబట్టి తిరుమలకు పలుమార్లు వెళ్లి వెంకన్నను దర్శించుకొని వెనుదిరుగుతారు. ఆ చుట్టుపక్కల ఉన్న అద్భుత ప్రాకృతిక దృశ్యాల వైపు వెళ్లరు. ప్రకృతి ప్రేమికులు మాత్రమే ఆ పని చేయగలరు. కానీ అతి కొద్దిమంది ఆ ఆనందాలను పలువురికి పంచాలనుకుంటారు. అలాంటి వాళ్లలో రాఘవ శర్మ గారిని ప్రధానంగా చెప్పుకోవాలి. గత కొన్నేళ్లుగా వారు చూసిన తిరుమల కొండల అందాలకు, ఆనందాలకు అక్షర రూపమే ఈ పుస్తకం.

### ప్రతి వాక్యం రసాత్మక కావ్యమే!

"వాక్యం రసాత్మకం కావ్యం" అని విశ్వనాథుడు తన లక్షణ గ్రంథం సాహిత్య దర్పణం లో చెప్పినట్లు ఈ పుస్తకంలోని ప్రతి వాక్యం రసాత్మకమైన కావ్యమే... శేషాచలం కొండకోనల్లో విహరిస్తూ, పవిత్ర తీర్థాలలో జలకాలాడుతూ, వనమూలికా పవనాలను శ్వాసి స్తూ, ప్రాణవాయువును ఊపిరితిత్తుల నిండా నింపుకొని, జల సంగీతాన్ని ఆలకిస్తూ, పాఠ కులు పుస్తకంలో మునిగిపోతారు. శేషాచ లం అడవులు వివిధ జంతువులకు, ఎర్ర చందనం వృక్షాలకే కాకుండా పలురకాల మూలికా వృక్ష సంపదకు కూడా నెలవై ఉ న్నాయి. జీవ వైవిధ్యానికి పేరుగాంచాయి. ఆ మూలికా వృక్ష సంపద విజ్ఞానమంతా ఈ పుస్తక పఠనం వల్ల పాఠకులకు దక్కుతుంది.

### శేషాచలం అడవుల యాత్రకు ఇది గైడ్!

అంతేకాదు, శేషాచలం అడవుల్లోకి వెళ్లాలనుకునే వాళ్ళకు ఈ పుస్తకం ఒక గైడ్ లాగా పనిచేస్తుంది. ఏ దారి ఏ తీర్థానికి వెళుతుందో, ట్రెక్కర్లు ఎక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ట్రెక్కర్ల మధ్య ఉండే పరస్పర సహకారం మొదలైన అంశాలు వివరంగా చెప్పడం వలన కొత్త ట్రెక్కర్లకు కావలసినంత ఉత్సాహం, భరోసా వస్తాయి. ఏ కొండ ఎన్ని కిలోమీటర్ల దూరం ఉంది? అవసరమైతే చతష్పాదాలతో వెళ్ళవలసిన కొండకోనలు ఏవి? దట్టమైన అడవిలో ఒక మోస్తరుగా వెళ్ళే ప్రదేశాలు, ఒక రోజులోనే వెళ్ళ రాగలిగిన ప్రదేశాలు అన్నింటిని చాలా వివరంగా ఇచ్చారు. పుస్తకాన్ని ముందు పట్టుకొని తమ శక్తి సామర్థ్యాలను బట్టి ట్రెక్కర్లు వెళ్లవచ్చు.

### బ్రహ్మ గుండానికి మహిళా ట్రెక్కర్లు

ట్రెక్కింగ్ అనేది మగవాళ్ళకే సొంతమా? ఆడవాళ్లు ట్రెక్కింగ్ చేయలేరా? లాంటి ప్రశ్న లకు సమాధానమే 'బ్రహ్మ గుండానికి మహిళా ట్రెక్కర్లు' అనే చాప్టర్. ఈ పుస్తకంలో రచయిత పేర్కొన్న ప్రదేశాలలో ముందుగానే చెప్పినట్లు తలకోన రెండు సార్లు, శిలాతోరణం రెండుసార్లు, చంద్రగిరి దుర్గానికి రెండుసార్లు, అతి పురాతనమైన, చారిత్రాత్మకమైన గుడిమల్లం ఆలయానికి ఒకసారి నేను వెళ్లాను. ఈ పుస్తకంలో శేషాచలం అడవులు, కొండలు, కోనలే కాకుండా చారిత్రాత్మకమైన ప్రదేశాలకు సంబంధించిన.. చంద్రగిరి దుర్గం, సందిగ్ధ సౌందర్యం గుడిమల్లం శివలింగం అనే వ్యాసాలు రెండున్నాయి. వీటికి సంబంధించిన చారిత్రక, పరిశోధనాత్మక వివరాలను సవివరంగా రాశారు. 'డేర్ డెవిల్ ట్రెక్కర్లు' టిటిసి (తిరుమల ట్రెక్కింగ్ క్లబ్) గురించి రాసింది. ప్రకృతి ప్రేమికులైన టిటిసి వాళ్లు కేవలం వాళ్లు మాత్రమే వెళ్లకుండా ఇతరులను కూడా తీసుకువెళ్లడం ప్రశంసనీయం. ఈత రాని వాళ్ళను సైతం ట్యూబుల సహా యంతో పెద్ద పెద్ద నీటి గుండాలను నిర్భ యంగా పాటించడం అభినందనీయం. రచయిత వారి కాంటాక్టు నెంబర్ కూడా ఇచ్చి ఉంటే బాగుండేది.

### త్వరలో 'తిరుమల దృశ్యకావ్యం-2'

మొత్తానికి తిరుమల దృశ్య కావ్యం తిరుమల అందాలను పాఠకుల కళ్లముందు సాక్షాత్కరింపజేస్తుంది. పుస్తకం చదివాక ఆ అందా లను ప్రత్యక్షంగా చూసి ఆనందించే వాళ్లు కొందరైతే... అక్షర రూపేణా అవగాహన చేసుకొని ఆనందించే వాళ్లు మరికొందరు. ఆ అన్నట్టు తిరుమల దృశ్య కావ్యం 2 కూడా త్వరలో రాబోతోందడోయ్! చూడాలి ... అందులో రచయిత పాఠకులకు ఏయే ప్రదేశాలు చూపించబోతున్నారో....!

# మైనర్ల మేజర్ మిస్టేక్స్!

ఒక దశాబ్దకాలం ముందర అత్యాచారాలు, దొంగతనాలు, ర్యాగింగ్ లాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో మేజర్లే ఉండేవా రు. కానీ గత ఐదారు సంవత్సరాలుగా ఇటు వంటి ఘటనలకు పాల్పడుతున్నవారిలో పదిహేను నుండి పద్దెనిమిది ఏళ్లలోపు వారు (మైనర్లు) ఎక్కువగా ఉంటున్నారు. మైనర్లు ఎక్కువగా ఎటువంటి తప్పులు చేస్తు న్నారు? అందుకు కారణం ఏమిటి? ఇలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి?

### మేజర్ మిస్టేక్స్..

మైనర్లు ఎదుటి వారికి ఇబ్బంది కలిగించకుండా చేసే అల్లరి పరవాలేదు. కానీ శృతిమించిన అల్లరి ప్రమాదకరం. అబ్బాయిలు, స్నేహభావంతో ఉండాల్సిన సహచర ఆడపిల్లలను టీజ్ చేస్తున్నారు. తోటి విద్యార్థులతో గొడవలు పడుతున్నారు. చదువుకు ప్రాధా న్యత ఇవ్వకుండా ఫ్యాషన్, స్టైల్, వినోదానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ఇవి చూడడానికి చిన్న విషయాలుగా కనిపించవచ్చు. కానీ ఇది వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. మైనర్లు సరదాగా మొదలు పెట్టిన ధూమపానం, మద్యపానం వ్యవసానాలుగా మారుతున్నాయి. వీటితో పాటు ప్రమాదకరమైన గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుమందులుకు అలవాటు పడుతున్నా రు. అక్కడితో ఆగకుండా వీటిని విక్రయించడం, సరఫరా చేయడం వంటి పనులు చేస్తున్నారు. ఇక సామాజిక మాధ్య మాల్లో రీల్స్, స్టేటస్‌లు అంటూ పేరు రావడం కోసం ప్రమాదకరమైన విన్యా సాలు చేస్తు న్నారు. పదేపదే లైక్‌లు, షేర్లు ఎంతమంది చేశారో అంటూ నిత్యం అదే పనిగా మొబైల్ చూస్తున్నారు. చూడకూడని పోర్న్ సైట్లు వీక్షిస్తున్నారు. కొంతమంది ఆన్లైన్లో గేమిం గ్, బెట్టింగ్‌కు అలవాటు పడి పెట్టుబడి కోసం ఆన్లైన్‌లో రుణాలు తీసుకు ని అవి తీర్చలేక, తల్లిదండ్రులతో చెప్ప లేక రుణాలిచ్చేవారి టార్చర్ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం మై నర్లకు డ్రైవింగ్



లైసెన్స్ మంజూరు చేయ దు. కానీ వీరు బైకులను వేగంగా నడు పుతూ ప్రమాదాలకి గురవుతున్నారు. వారి వలన ఇతరులు ప్రమాదాలకు గురవుతున్నారు.

### పరిష్కారాలు..

మనం అవునన్నా కాదన్నా యువతలో కొందరు చేస్తున్న ఆకృత్యాలకు బాధ్యత వహించాల్సిన వ్యవస్థలు మూడు ఉన్నాయి. అవి కుటుంబం, సమాజం, పాఠశాల. మైనర్లపై మూడింటి ప్రభావం ఎక్కువ. కుటుంబాలలో తల్లిదండ్రులు వారి మైనర్ పిల్లలకు అనవసరంగా మొబైల్ ఫోన్స్ ఇవ్వకూడదు. అవసరార్థం ఇచ్చినా కూడా వారిపై నిఘావేయాలి. ఎట్టి పరిస్థితుల్లో కూడా మోటార్ వాహనాలను నడపనీయరాదు. ఏది మంచో ఏది చెడో ఇంట్లో పెద్దలు చెప్పాలి. సమాజంలో పౌరులు ఎవరు ఎలాపోతే మాకేంటి అనే ధోరణి విడనాడాలి. పిల్లల తల్లిదండ్రుల దృష్టికి పిల్లల చేస్తున్న తప్పులను తీసుకువెళ్లాలి. సినీ నిర్మాతలు, దర్శకులు అశ్లీల చిత్రాలను తీయకూడదు. సమాజం ప్రోత్సహించకూడదు. యూట్యూబ్‌లలో వచ్చే చిత్రాలపై కూడా సెన్సార్ ఉండాలి. ఇక ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. కానీ ర్యాంకులకే పరిమితమైన ప్రైవేటు పాఠశాలలు ఇంజనీరింగ్ లేదా మెడిసిన్ అంటూ కేవలం గణితం, సైన్స్ సబ్జెక్స్ మీదనే బోధన కొనసాగిస్తున్నారు. నైతిక విలువలను బోధించడం లేదు. ఇక్కడ కూడా విలువలు నేర్పే ఇతర పాఠ్యాంశాల మీద కూడా శ్రద్ధ వహించాలి. అప్పుడే మంచి సమాజాన్ని తయారు చేయగలం.

# పంతుళ్లు ప్రభుత్వంపై గొంతెత్తకూడదా?



కొత్తగా ఇథనాల్ పాలసీ ప్రవేశ పెట్టింది. ఇది ఒక రకమైన ఇంధనం. చెరకు, వరి, జొన్న, మొక్కజొన్నల నుంచి రసాయనిక ప్రక్రియ ద్వారా ఇథనాల్ తయారు చేస్తారు. రాష్ట్రంలో 30 ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. అంతవరకు బాగానే ఉంది. పరిశ్రమలు దేశ ప్రగతికి అవసరమే. కానీ పరిశ్రమల ఏర్పాటు ఏ ప్రాంతంలో? పరిశ్రమల కాలుష్య ప్రభా వం ఎంత? కాలుష్య నివారణ చర్యలు, నష్టపరిహారాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏ మేరకు? అన్నది ప్రధానం. ప్రజల ప్రధాన ఆహార పదార్థాలను ఈ పరిశ్రమలకు ముడి పదార్థంగా వాడడంలో సందేహం. ఈ విషయాల్లో స్థానిక ప్రజలు అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి, నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరులో ఇప్పటికే ఇథనాల్ పరిశ్రమ నిరసనల మధ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి వద్ద ఏర్పాటు అవుతున్న ఇథనాల్ పరిశ్రమలను స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రోగ కారక కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు పచ్చని పొలాల మధ్య ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య నివా రణ చర్యలు ఏవని నిలదీస్తున్నారు. ఏడాదిగా వివిధ రూపాల్లో ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి.

ఉపాధ్యాయులు సమాజాన్ని పట్టించుకోకూడదని ఎక్కడా లేదు. కాలుష్య కారకమైన పరిశ్రమను వ్యవసాయ భూముల్లో జనావాస ప్రాంతాల్లో ఏర్పాటు చేయకూడదు అంటూ ఉద్యమించిన ప్రజల గొంతుకతో శ్రుతి కలిపిన ఇద్దరు ఉపాధ్యాయులపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక ఉపాధ్యాయునిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంతో నిరసన బాటలో నడుస్తున్న ఆందోళనకారులపై నిర్బంధాలు పునరావృతమవుతున్నాయన్న ఆందోళన ప్రజాస్వామిక వాదుల్లో వ్యక్తమవుతున్నది. బాధ్యత గల పౌరులుగా ఉపాధ్యాయులు సామాజిక సమస్యల పట్ల స్పందించడం ప్రజల పక్షాన నిలబడడం కొత్త కాదు. అందుకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితమే ఉదాహరణ. ఆయన కూడా తెలంగాణ కోసం నిర్బంధాలను ఎదుర్కొన్న వారే. 70 దశకంలో కూడా ఇదే విధంగా ప్రజల పక్షం వహించిన ఉపాధ్యాయులపై నాటి ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాయి. అధికారంలో ఉన్న పార్టీలు ఏవైనా ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా "మేమేం చేసినా నోరెత్తకూడదు అంతే" అనే ధోరణి చూ స్తుంటే స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో సిపాయిల తిరుగుబాటును అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చిన "గాగింగ్ యాక్ట్" గుర్తుకొస్తున్నది. అప్రకటిత ఎమర్జెన్సీ మళ్లీ అమలవుతుందేమోనన్న అనుమానం బలపడుతున్నది. ఇప్పటికే ప్రజల ప్రజాస్వామ్య హక్కులను హరించే అనేక సందర్భాలను చూస్తున్నాం. ప్రజాస్వామిక ఉద్యమాలకు మద్దతుగా నిలిచిన ఎందరో ఉపాధ్యాయులు ఎన్నో నిర్బంధాలను కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఉపాధ్యాయుల భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను న్యాయస్థానాలు కొట్టివేశాయి.

### బలవంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తారా?

ఇక్కడ విషయం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ఓ ఏడాది క్రితం

### ప్రజలపక్షం వహిస్తే సస్పెన్షన్, అరెస్టు..

ఈ నేపథ్యంలో నిర్మల్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరేపల్లి విజయకుమార్ యథావిధిగా తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూనే మిగతా సమ యాల్లో ప్రజలతో గొంతు కలిపారు. ఉపాధ్యాయునిగా 30 ఏళ్ల అనుభవం ఉన్న విజయ్ కుమార్ నిర్మల్ ప్రాంత ప్రజల తలలో నాలుకలాగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆదిలాబాద్ జిల్లా విద్యావంతుల వేదిక, కోదండరామ్‌తో కలిసి టీజేఏసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన టీపీటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘానికి జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్న విజయ్ కుమార్‌ను ఈనెల రెండవ తేదీన ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వివిధ అభియోగాలు మోపింది. నిర్మల్ పట్టణం దాటకుండా ఆంక్షలు విధించింది. ప్రభుత్వం దృష్టిలో ఆయన చేసిన నేరమేమిటంటే ప్రజలతో కలిసి నడవడమే. అలాగే నారాయణపేట జిల్లాకు చెందిన జూనియర్ లెక్చరర్ బండారి లక్ష్మయ్యపై ప్రభుత్వం సుదీర్ఘకాలం సస్పెన్షన్ వేటు వేసి దానిని తర్వాత ఉపసంహరించుకుని దూరంగా బదిలీ చేసింది. మధ్యలో రిమాండు, జైలుతో సహా నిర్దాక్షిణ్యంగా రౌడీ షీట్ కూడా ఓపెన్ చేసింది. వాస్తవానికి లక్ష్మయ్య కులవివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. పేద దళిత కుటుంబం నుంచి ఎదిగి వచ్చిన విద్యాధికుడు. చిత్తనూరులో ఇథనాల్ పరి శ్రమ ఏర్పా టును వ్యతిరేకించిన ప్రజలతో స్థానికుడైన లక్ష్మయ్య మమేకం కావడమే ఆయన నేరమట. ఎంత దారుణం!

### ఉపాధ్యాయులు ప్రజల్లో భాగమే..!

పరిశ్రమ ఏర్పాటు వల్ల పరిసరాలు కాలుష్యం బారిన పడినా, పచ్చని పంట పొలాలు విచ్చుకుపోయి బీడుగా మారినా సమాజానికి తీరని దీర్ఘకాలిక నష్టం జరుగుతుంది. పైగా ఒక పరిశ్రమ వస్తుందంటే సహజంగానే ఆ ప్రాంత ప్రజలకు రకరకాల అనుమానాలు భయాలు కలిగే అవకాశం ఉంది. అభ్యంతరం వ్యక్తం చేసే హక్కు కూడా ప్రజలకు ఉంది. ఉపాధ్యాయులు కూడా ప్రజల్లో భాగమే. వారికీ హక్కులుంటాయి. పరిశ్రమ ఏర్పాటు వల్ల కలిగే సాధక బాధకాలకు, కష్టనష్టాలకు ఉపాధ్యాయులు మినహాయింపు కాదు. ప్రభుత్వ ఉద్యోగి అయినంత మాత్రాన భావ ప్రకటన స్వేచ్ఛను వదులుకోవాల్సిన ఆగత్యం లేదు. వివిధ సందర్భాల్లో న్యాయస్థానాలు అదే చెప్పాయి. భావ ప్రకటన వల్ల దేశానికి తక్షణ ప్రమాదం ఏర్పడినప్పుడు మాత్రమే ప్రభుత్వం చర్యలు తీసుకునే ఆస్కారం ఉంటుందన్నాయి.

### పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ఏల?

కాలుష్యం పంటల విధ్వంసం ప్రాతిపదికగా పరిశ్రమ ఏర్పాటు వ్యతిరేకిస్తే అది తక్షణ ప్రమాదమూ కాదు. తీవ్ర మైన నేరం కాదు. ఇద్దరూ బాధ్యత గల ప్రభుత్వ ఉద్యో గులు ఆయా ప్రాంత వాసులుగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలు కూడా ప్రభుత్వానివి కావు. ప్రైవేటు యాజమాన్యాలవి. దానికే ప్రభుత్వం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అన్నట్లు తీవ్రమైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులపై మోపిన కేసులు ఎత్తివేసి, సస్పెన్షన్లను, బదిలీలను రద్దు చేసి సుహృద్భావ వాతావరణంలో పర్యావరణవేత్తలు మేధావుల సమక్షంలో చర్చలు జరిపి ఉభయతారకమైన పరిష్కారాన్ని కనుగొనడం మంచిది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఎన్నికల వాగ్దానం అధినేతలు మరిచిపోతారేమో కాని ప్రజలు గుర్తుంచుకుంటారు.